గరిష్టం/కనిష్టం
34.1 /21.4

వాతావరణం
రోజులో అప్పుడప్పుడు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఉదయం, రాత్రివేళలో చలి తీవ్రత తక్కువగానే ఉండే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

3న జాబ్ మేళా

గద్వాల అర్బన్: నిరుద్యోగ యువతకు కర్నూల్, గద్వాల, అయిజ, అలంపూర్, ఉండవెల్లి ప్రాంతాల్లో వివిధ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈనెల 3వ తేదిన ఉదయం 11గంటలకు జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. వినూత్న ఫర్టిలైజర్‌లో మార్కెంటింగ్ కొరకు ఎస్సెస్సీ, ఇంటర్మీయడిట్, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు విభాగంలో ఏదైన డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని, ఆసక్తి గల నిరుద్యోగులు తమ విద్యార్హత సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తీసుకు రావాలని సూచించారు.

ఆర్డీఎస్ డీ–34కు మరమ్మతు చేయాలి



ఉండవెల్లి: ఆర్డీఎస్ డీ–34 కాల్వకు మరమ్మతు చేయించాలని ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్ రెడ్డిని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు లోకేశ్వర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. మండలంలోని ఆర్డీఎస్ చివరి ఆయకట్టుకు నీరు చేరడం లేదని, దీంతో పంటలు ఎండుముఖం పట్టాయని ఈఈ దృష్టికి తీసుకెళ్లారు. తక్కశీల, కంచుపాడు, ప్రాగటూరు, శేరుపల్లె, మారమునగాల–1, 2 లకు ఇటిక్యాలపాడులో ఉన్న డి–34 డిస్ట్రిబ్యూటర్‌లో సిల్ట్ పనులు, 15 ఏళ్లుగా ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదని, ఇప్పటికైనా మరమ్మతు చేపట్టి చివరి ఆయకట్టు వరకు నీరందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి, నరసింహ, చాంద్ భాషా పాల్గొన్నారు.

కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో పథకాల అమలు



గట్టు: కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలకు ఉపయోగించుకుంటూ గొప్పలు చెప్పుకుంటుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి ఆరోపించారు. శనివారం ఇందువాసిలో బూత్ కమిటీ, మండల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి కార్యకర్త ప్రజలకు తెలియజేయాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టే విధంగా గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేయాల్సిన అవసరం ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే రాష్ట్రంలో వైకుంఠధామాలు, రైతు వేదికలు, గ్రామాల్లో సీసీ రోడ్లు, హరితహారం పనులు చేపడుతున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఏటా రూ.6 వేలను జమ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అబద్దాలతో కాలం గడుపుతున్నట్లు ఆరోపించారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు నేరుగా నిధులను అందజేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వాటిని కూడా మళ్లిస్తున్నట్లు ఆరోపించారు. గద్వాలలో డీకే అరుణను గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. బల్గెర శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, నాయకులు గోవిందు, నర్సన్న, రవిగౌడు, సంజీవనాయుడు, ఆంజనేయులు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

పత్తి క్వింటా రూ.8,109

జడ్చర్ల: బాదేపల్లిలోని వ్యవసాయ మార్కెట్‌లో శనివారం పత్తికి గరిష్టంగా రూ.8,109, కనిష్టంగా రూ.6,090 ధరలు లభించాయి. అలాగే మొక్కజొన్నకు గరిష్టంగా రూ.2,323, కనిష్టంగా రూ.2,220 పలికింది. హంసకు గరిష్టంగా రూ.1,951, కనిష్టంగా రూ.1,829, ఆర్ఎన్ఆర్‌కు గరిష్టంగా రూ.2,501, కనిష్టంగా రూ.1,896, కందులు గరిష్టంగా రూ.6,919, కనిష్టంగా రూ.6,299, ఉలువలు రూ.5,455, పెబ్బర్లు రూ.6,050, రాగులు రూ.2,222 చొప్పున పలికాయి.

రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు
ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని మార్కెట్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి యార్డు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పత్తి యార్డులో కొనుగోళ్లను పరిశీలించారు. రైతులకు మంచి ధరలు లభించేలా చూస్తామని, కూలిన ప్రహరీ నిర్మాణానికి కృషిచేస్తామని చెప్పారు. ఆయన వైస్ చైర్మన్ దానీష్, డైరెక్టర్ రమావత్ రుథార్, కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యే లక్ష్యం



- 'మన ఊరు – మన బడి' పనులు త్వరితగతిన పూర్తి
- 161 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన
- గద్వాలలో 300, అలంపూర్‌లో 100పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు వేగవంతం
- మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ చేసేందుకు చర్యలు
- 'ధరణి' సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ
- కలెక్టర్ వల్లూరు క్రాంతి
- కొత్త ఏడాదిలో జిల్లాలో చేపట్టనున్న అభివృద్ధి పనులు, లక్ష్యాల వెల్లడి

గద్వాల రూరల్: 'జిల్లాల్లో అత్యధికంగా రూరల్ ప్రాంతమే ఉంది. అందుకే ప్రతిఒక్కరికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. వీలైనంత త్వరగా మన ఊరు మన బడి కింద గుర్తించిన పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు గద్వాల, అలంపూర్‌లో నూతన ఆస్పత్రుల నిర్మాణం వేగవంతం చేస్తాం. గ్రామీణ వైద్యశాలలు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. బాలకార్మికుల వ్యవస్థను రూపుమాపేందుకు, బడిబయట పిల్లలను తిరిగి బడిలో చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. ధరణి సమస్యలను సైతం సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాం. నూతనంగా నిర్మిస్తున్న సమీకృత భవనాన్ని పూర్తి చేసి జనవరిలో ప్రారంభిస్తాం..' అని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న వేళ కలెక్టర్‌ను శనివారం 'సాక్షి' పలకరించింది. ఈ ఇంటర్వ్యూలో గతేడాదిలో సాధించిన పలు అభివృద్ధి పనులతోపాటు, నూతన సంవత్సరంలో ఎంచుకున్న లక్ష్యాలను పంచుకున్నారు. ఆ వివరాలు కలెక్టర్ మాటల్లోనే..

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యం

జిల్లాలో బాలకార్మికుల సంఖ్యను తగ్గించేందుకు ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, పోలీసు, లేబర్ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక టీంలను నియమించి చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి నెలా 2వ మంగళవారం తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి కాటన్ మిల్లుల్లో బాలకార్మికులు పనిచేయకుండా చర్యలు తీసుకున్నాం. బాలలతో పనిచేయించుకునే యజమానులపై కేసులు కూడా నమోదు చేస్తున్నాం. జిల్లాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారిని మామ్, సామ్‌గా విభజించి పౌష్టికాహార లోపాన్ని అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నాం. 643 మంది పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించి లోపాన్ని అధిగమించాం. జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు కూడా రావడం జరిగింది.

161 పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతాం
మన ఊరు మన బడి పథకం కింద జిల్లా వ్యాప్తంగా 161 పాఠశాలలను మాడల్‌స్కూళ్లుగా తీర్చిదిద్దనున్నాం. జనవరి నాటికి 24పాఠశాలలను మాడల్ స్కూళ్లగా పూర్తి చేయాలని నిర్ణయించాం. వారం పదిరోజుల్లో 4, 5స్కూళ్లను పూర్తి చేస్తాం. బడి బయట పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాం. జిల్లా వ్యాప్తంగా మొత్తం 674 మంది బడిమానేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించడం జరిగింది.


వైద్యం మరింత చేరువ..
జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతనంగా 300 పడకల ఆసుపత్రి, అలంపూర్‌లో 100 పడకల ఆసుపత్రి, గ్రామాల్లో పల్లెదవఖానాలు నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వీటన్నింటిని మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేసి అందరికి నాణ్యమైన వైద్యం అందేలా చేయాలన్నదే ప్రధాన ఉద్దేశ్యం. జిల్లా ఆసుపత్రిలో రూ.25లక్షల నిధులతో రోగులకు మరింత మెరుగైన సదుపాయాలు కల్పించేలా పనులు చేయిస్తున్నాం. టిఫా స్కానింగ్ యంత్రం సైతం అందుబాటులో ఉంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీలు అయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాం. జిల్లా ఆసుపత్రిలో నవంబర్‌లో 403 డెలివరీలు జరిగాయి. టీ–హబ్ ఏర్పాటులో అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగానే అందిస్తున్నాం. త్వరలోనే కళ్లు, ఎముకలకు సంబంధించి ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేస్తాం.

మున్సిపాలిటీల్లోనూ ఫిర్యాదుల దినోత్సవం
జిల్లా వ్యాప్తంగా ఉన్న నాలుగు మున్సిపాలిటీలలో అన్ని రకాల అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతాం. అన్ని మున్సిపాలిటీలలో ఫిర్యాదు దినోత్సవాన్ని నిర్వహించేలా చర్యలు చేపడుతున్నాం. అంతర్గత రహదారులు, డ్రెయినేజీలు, పార్కుల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపడతాం. పన్ను వసూళ్ల వందశాతం చేపట్టి మున్సిపాలిటీల ఖజానాను బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

యువత కష్టపడితే ప్రభుత్వ కొలువు సులువే..
రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల చేసింది. యువత ప్రణాళిక బద్ధంగా చదివి అనుకున్న లక్ష్యం సాధించాలి అని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. అలాగే, యువతకు ఆల్‌ది బెస్ట్, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను 'సాక్షి' ద్వారా తెలిపారు.

రోడ్డు ప్రమాదాలకు చెక్

- సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట
- ఎస్పీ రంజన్ రతన్‌కుమార్



ఎస్పీ రంజన్‌రతన్ కుమార్

గద్వాల రూరల్: 'జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు.. నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామాల్లో అవగాహన సదస్సులు, కళాజాతాలు విధిగా నిర్వహిస్తాం..' అని ఎస్పీ రంజన్ రతన్ కుమార్ అన్నారు. నూతన సంవత్సరంలోకి అడుగిడుతున్న వేళ ఎస్పీ శనివారం 'సాక్షి'తో ముచ్చటించారు. స్మార్ట్ పోలీసింగ్ విధానం.. పోలీస్‌శాఖలో తీసుకురానున్న సంస్కరణలు తదితర వివరాలు పంచుకున్నారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

బ్లాక్ స్పాట్ల గుర్తింపు
రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాం. జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించాం. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టం కింద జరిమానా విధించాం. జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహనాలను తరచూ తనిఖీ చేపట్టనున్నాం. మలుపులు వద్ద, తరచూ సంభవిస్తున్న ప్రమాదాల స్థలాలపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశాం. హెల్మెట్, లైసెన్స్ లేని వారిని గుర్తించి, స్పీడ్ కంట్రోల్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తున్నాం.

సైబర్ నేరాలపై ఉక్కుపాదం
రెగ్యులర్ పోలీసింగ్ విధానాలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి స్మార్ట్‌వర్క్ చేసేలా పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇస్తాం. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు విధిగా అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. జిల్లా రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉంది. దీంతో అంతరాష్ట్ర దొంగలు ఇక్కడ దొంగతనాలు సులువుగా చేస్తున్నారు. వీరిపై ప్రత్యేక నిఘా పెంచి వీరిని కట్టడి చేస్తాం. ఇందుకోసం పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇస్తాం.

వృత్తి నైపుణ్యంపై శిక్షణ
నేరాలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తు చేసే క్రమంలో అవలంభించాల్సిన నైపుణ్యాలు పెంచేలా పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇస్తాం. అదేవిధంగా కోర్టుల్లో విచారణలో కొనసాగుతున్న కేసులకు సంబంధించి సాక్ష్యాలు సేకరణ, కోర్టులో సమర్పణ వంటివాటిపై కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇలా చేయడం వల్ల నేరగాళ్లకు శిక్ష పడడంతోపాటు నేరాల సంఖ్యను అదుపు చేయవచ్చు... అని ఎస్పీ రంజన్‌రతన్‌కుమార్ అన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన అవసరం



ఉండవెల్లి పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ రంగస్వామి

ఉండవెల్లి: చదువుకున్న విద్యార్థులు అధిక శాతం ఆన్‌లైన్ మోసాలకు గురవుతున్నారని, ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేక అవగాహన కల్పించాలని డీఎస్పీ రంగస్వామి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 5ఎస్ ఇంప్లిమెంటెన్స్, కోర్టు అధికారుల రూమ్‌లలో రికార్డులను భద్రపరిచే స్థలం ఏర్పాటు చేసుకోవాలని, రోజు వారిగా నిర్వహిస్తున్న కేసులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న డైరీలో నమోదు చేసుకోవాలని సూచించారు. కేసులు నమోదైన, ప్రమాదాలకు గురైన వాహనాలను ప్రత్యేకంగా పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో పర్యటించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేవిధంగా చూడాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ మోసాలు, అనుమానితులు సంచరిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తం చేయాలన్నారు. డయల్ 100కు వచ్చే కాల్స్‌పై వీలైనంత వేగంగా స్పందించి ఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించాలన్నారు. నేషనల్ హైవేపై, అలంపూర్ చౌరస్తాలో, టోల్‌గేట్ సమీపంలో అన్ని చోట్ల పెట్రోలింగ్ నిర్వమించాలని, ప్రతి ఒక్కరు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలని పేర్కొన్నారు. డ్రంక్‌అండ్ డ్రైవ్ టెస్టులు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై చర్యలు తీసుకుని నేరుగా కోర్టులకు హాజరు పర్చడం చాలా మంచిదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన ఉత్తమ ర్యాంకులలో ఉండవెల్లి పోలీస్‌స్టేషన్‌కు 23వ స్థానం రావడంపై ఎస్‌ఐ బాల్‌రాజును, ఏఎస్‌ఐ అయ్యన్నను, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో సీఐ సూర్య నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

మానవపాడు: ఆరోగ్యకేంద్రాలకు వచ్చేరోగులకు మెరుగైన వైద్యం అందించాలని స్టేట్‌టీమ్ జేడీ డాక్టర్ పద్మజ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని స్టేట్ టీం సభ్యులు, అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు, మహిళల్లో రక్తహీనత సమస్య రాకుండా అవగాహన కల్పించాలని, ప్రధానంగా గర్భిణులను గుర్తించి వారికి ప్రత్యేకమైన సదుపాయలన అందించాలని అన్నారు. ఆరోగ్యకేంద్రంలో గదులు, రికార్డులను పరిశీలించారు. గర్భిణులకు ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని, హైరిస్క్ కేసులను గుర్తించి వారిని 102 ద్వారా జిల్లా ఆరోగ్యకేంద్రానికి పంపాలని సూచించారు. అలాగే, కాన్పుల సంఖ్యను పెంచాలన్నారు. శశికళ, వరలక్ష్మి, డిడిఎం రాము, డాక్టర్ విష్ణు, సూపర్‌వైజర్ చంద్రన్న, ఫార్మాసిస్ట్ తిరుమాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ పద్మజ



ఎర్రవల్లి చౌరస్తా సమీపంలోని ఓ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకల్లో విద్యార్థినులు

నయా జోష్..

2023కి ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు



గద్వాలలో కేకులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

- బేకరీల వద్ద జనం కిటకిట
- బహిరంగ ప్రదేశాల్లో వేడుకలపై పోలీసుల ఆంక్షలు

గద్వాల : నూతన సంవత్సర వేడుకలకు వారం రోజుల ముందే బేకరీల యజమానులు వందల్లో కేకులు తయారు చేయడానికి ఏర్పాట్లు చేశారు. డిమాండ్‌కు తగ్గట్టు వివిధ ఆకృతుల్లో తయారు చేసిన కేకులు అర్ధరాత్రి వరకు అమ్ముడుపోయాయి. బేకరీలతో పాటు వివిధ హోటళ్లు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించాయి. మొత్తంగా ఎంతో ఉత్సాహంతో జిల్లా వాసులు పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరంలోకి ఆనందంగా అడుగు పెట్టారు.

వేడుకలు ఇండ్లకే పరిమితం..
కొత్త సంవత్సరానికి కొంగొత్త ఆశలతో ప్రజలు స్వాగతం పలికారు. శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ప్రజలు వారివారి స్థాయిలో వేడుకలను నిర్వహించుకున్నారు. పోలీసుల ఆంక్షలు నేపథ్యంలో ఎక్కువ శాతం మంది ఎవరి ఇండ్లకు వారే పరిమితం అయ్యారు. పలు పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలకు సంబంధించిన కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. చాలా మంది యువత, విద్యార్థులు, పిల్లలు ఇంట్లోనే ఉండి కుటుంబ సభ్యులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. ప్రజలు గడియారంలో ముళ్లు పన్నెండు గంటలు చూపించగానే నింగి నంటే రీతీలో 'విష్ యూ హ్యాపీ న్యూ ఇయర్' అంటూ నినాదాలు చేస్తూ సంబరాన్ని జరుపుకున్నారు. గతానికి భిన్నంగా ప్రస్తుతం న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి. రాత్రి 10 గంటల వరకు సందడి కనిపించిన... తరువాత సందడి కనిపంచలేదు. తమ మధుర జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా .. ఇంట్లో ఆడుతూ పాడుతూ యువత కేరింతలతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఇదిలాఉండగా, కొంతమంది యువత రహస్య ప్రాంతాలలో విందులు, వినోదాలతో ఎంజాయ్ చేశారు.

డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు శనివారం రాత్రంతా జిల్లా కేంద్రంతో పాటు అయిజ, ఎర్రవల్లి చౌరస్తా, అలంపూర్ చౌరస్తా, ఆయా మండల కేంద్రాలలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులను రాత్రి పది గంటల కల్లా మూసి వేసి తనిఖీలు నిర్వహించారు. దీంతో రోడ్లు నిర్మానుషంగా మారాయి.



ధరూరులోని బేకరీ వద్ద..


ఈ కొత్త సంవత్సరం వేళ మీ అందరి జీవితాలలో సుఖశాంతులు, ఐశ్వర్యాలు కలగాలని కోరుకుంటూ...

నూతన సంవత్సర శుభాకాంక్షలు

Happy New Year 2023







Su	Mo	Tu	We	Th	Fr	Sa
January						
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31	1	2	3	4

Su	Mo	Tu	We	Th	Fr	Sa
February						
29	30	31	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	1	2	3	4

Su	Mo	Tu	We	Th	Fr	Sa
March						
26	27	28	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	1

Su	Mo	Tu	We	Th	Fr	Sa
April						
26	27	28	29	30	31	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29







Su	Mo	Tu	We	Th	Fr	Sa
May						
30	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31	1	2	3

Su	Mo	Tu	We	Th	Fr	Sa
June						
28	29	30	31	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	1

Su	Mo	Tu	We	Th	Fr	Sa
July						
25	26	27	28	29	30	1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

Su	Mo	Tu	We	Th	Fr	Sa
August						
30	31	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	1	2







Su	Mo	Tu	We	Th	Fr	Sa
September						
27	28	29	30	31	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

Su	Mo	Tu	We	Th	Fr	Sa
October						
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31	1	2	3	4

Su	Mo	Tu	We	Th	Fr	Sa
November						
29	30	31	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	1	2

Su	Mo	Tu	We	Th	Fr	Sa
December						
26	27	28	29	30	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30







మహిళల భద్రతకు చర్యలు

గద్వాల అర్బన్: మహిళలు, బాలికలపై దాడులను అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నామని సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటివ్ హర్షిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో సఖి కేంద్రం సేవలపై అవగాహన కల్పించారు. మహిళలు హింసకు గురైతే సఖి కేంద్రానికి 181కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో సరోజ, సరస్వతి, కీర్తన, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర సందడి


ధరూరులో..


కేటీదొడ్డి పాఠశాలలో..


అలంపూర్ చౌరస్తాలో కేకుల విక్రయాలు

జిల్లాలో నూతన సంవత్సర సందడి మొదలైంది. బేకరీలు, డెకరేషన్, మిఠాయి దుకాణాలు యువతీ, యువకులతో సందడిగా మారాయి. యువకులు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాన వీధులు, ప్రధాన మార్గాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ ఆనందాలను వ్యక్త పరిచారు. మరోవైపు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పలు సాంస్కృతిక, ఆట–పాటలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకలు ఆనందంగా చేసుకోవాలని, ఎలాంటి అపశృతి తలెత్తకుండా పోలీస్ శాఖ సైతం తగు చర్యలు చేపట్టింది. – సాక్షి, నెట్‌వర్క్

బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలి

శాంతినగర్: అయ్యప్ప స్వామిని అవమాన పరచడంతోపాటు హిందూ దేవుళ్లను కించపరుస్తూ మాట్లాడిన బైరి నరేష్, అనుచరులను కఠినంగా శిక్షించాలని అయ్యప్ప భక్తులు, బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. వడ్డేపల్లి పుర పరిధిలోని శాంతినగర్ ప్రధాన రహదారిపై ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బైరి నరేష్ వ్యాఖ్యలకు నిరసనగా రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.

ఉండవెల్లి: అయ్యప్ప సేవాసమితి, హిందూ సంఘాల నాయకులు శనివారం ఉండవెల్లి, అలంపూర్ చౌరస్తాలో ర్యాలీ చేసి డీఎస్పీ రంగస్వామికి ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయం నుంచి పాదయాత్ర నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహం ముందు బైరి నరేష్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

అలంపూర్‌రూరల్: నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు నరేష్‌ను కఠినంగా శిక్షించాలని అలంపూర్ పోలీస్ స్టేషన్‌లో అయ్యప్ప భక్తులు, బీజేపీ, ఆర్యవైశ్య నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజగోపాల్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.





రవాణా కార్మికుల సమస్యలు పరిష్కరించుకుందాం

అలంపూర్: కలిసికట్టుగా రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించుకుందామని పబ్లిక్, ప్రైవేట్ రోడు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. చౌరస్తాలోని కూడలిలో రవాణ రంగ కార్మికుల సంఘర్ష యాత్ర వాల్‌పోస్టర్‌ను నాయకులు శనివారం ఆవిష్కరించారు. 5వ తేదీన జిల్లా కేంద్రంలో సంఘర్ష యాత్ర ఉందని తెలిపారు. జనవరి 3వ తేది నుంచి 11వ తేదీ వరకు జీపుజాతా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శేక్షావలి, రఘు గౌడ్, సూరి, మద్దన్న, వెంకటేష్, రామకృష్ణ, రసూల్, స్వాములు, పరమేష్, రాఘవేంద్ర, మద్దిలేటి పాల్గొన్నారు.

3న అవగాహన సదస్సు

గద్వాల అర్బన్: జిల్లాలోని గ్రూప్–2, 3, 4 తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఈనెల 3న మధ్యాహ్నం 12గంటల వరకు జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక తెలిపారు. సదస్సులో అభ్యర్థులకు పరీక్షల్లో ఏ విధంగా రాణించాలనే అంశాలపై దిశానిర్దేశం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నర్సరీ పనుల్లో వేగం పెంచండి

మానవపాడు: మండలంలోని ఆయా నర్సరీలలో చేపట్టిన పనుల్లో వేగం పెంచాలని ఎంపీడీఓ రమణరావు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో వీసీ నిర్వహించారు. గ్రామాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వారంలో మొదటి మూడు రోజులు తడి, మూడు రోజులు పొడి చెత్తను సేకరించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

కేటీదొడ్డి: రాష్ట్రంలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. మండలం కేంద్రంలోని శనివారం మండల అధ్యక్షుడు మహానందిరెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు హాజరై బూత్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మహదేవ్, పద్మారెడ్డి, శ్రీనివాసులు, అశోక్, జంగిలప్ప, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

గట్టు: మండలంలోని ఆలూరులో నిర్వహించే గోకరమయ్య ఉర్సు, వీరాంజనేయస్వామి జాతర సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని శనివారం ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచ్ మల్లమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లమ్మ, ఎంపీటీసీ ఆనంద్‌గౌడ్, రాముశెట్టి, తిమ్మప్ప పాల్గొన్నారు. బస్వాపురంలో గోకరమయ్య ఉర్సు సందర్భంగా కబడ్డీ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులతొ కలిసి ఎంపీపీ కబడ్డీ ఆడారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు సరుకుల పంపిణీ

రాజోళి: టీబీ వ్యాధితో బాధపడుతున్న రోగులకు నిత్యావసర సరుకులను అందచేసేందుకు దాతలు ముందుకు రావడం శుభపరిణామమని ఎంపీడీఓ గోవిందు రావు, తహసీల్దార్ జోషి శ్రీనివాస్ శర్మ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న 20 మంది వ్యాధిగ్రస్తులకు ఉచితంగా బియ్యం, కందిపప్పు, నూనె, ఇతర నిత్యావసర సరుకులను అందచేశారు. టీబీపై ప్రజల్లో చైతన్యం పెరిగిందని, ప్రతి ఒక్కరు చిన్న పాటి లక్షణాలు కలిగిన వెంటనే ఆస్పత్రిలో పరీక్షలు చేసుకుని, వైద్యం తీసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు నిసాక్, టీబీ సూపర్‌వైజర్, జయప్రకాష్, జిల్లా కో ఆర్డినేటర్ సాధిక్ పాల్గొన్నారు.

ఆదిశిలా క్షేత్రంలో పూజలు

మల్దకల్: మండల కేంద్రంలోని లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి దాసంగాలు పెట్టి నైవేద్యాలు సమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

గట్టు: గ్రామంలో అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని సర్పంచ్ ధనలక్ష్మి కోరారు. శనివారం మండల కేంద్రంలోని పంచాయతీలో గ్రామ సభను నిర్వహించారు. చేపట్టిన అభివృద్ధి పనులతో పాటుగా వివిధ సమస్యలపై చర్చించారు. సర్వే నెంబర్ 493లో గతంలో ఇళ్ల పట్టాలిచ్చిన దాంట్లో వేరే వ్యక్తులు ఉన్నారని, దీనిపై విచారణ చేయాలని, గ్రామ కంఠం భూములపై సర్వే చేయాలని, వీఆర్ఏలు పంచాయతీ పరిధిలోనే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.


బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు మరియు సంబంధిత వ్యక్తులకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం తిప్పుదంపల్లి గ్రామానికి చెందిన కీ॥శే॥ కరణ్ సింగ్ ఠాకూర్ గారికి నా క్లయింట్ కల్పన గౌర్ (సోలాపూర్, మహారాష్ట్ర) గారు కూతురు మరియు శక్తి సింగ్ గౌర్, జ్యోతి చౌహాన్, సంధ్య రాని, నీతూ పవార్, నారాయణ సింగ్ ఠాకూర్, అనురాధ సింగ్ ఠాకూర్, సాక్షి ఠాకూర్, శివాని ఠాకూర్ మొదలగు వారము చట్టబద్ధంగా మొదటి శ్రేణి వారసులుగా ఉన్నాము. మా తండ్రి కీ॥శే॥ కరణ్ సింగ్ ఠాకూర్ చనిపోయే నాటికి స్థిరాస్తి వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, తిప్పుదం పల్లి గ్రామంలో ఉన్న వ్యవసాయ పొలం సర్వే నంబర్ 159, 160, 161, 162, 163లలో గల మొత్తం భూమి 42 ఎకరములు కలదు. మా తండ్రి చనిపోయిన తర్వాత పైన తెలిపిన పట్టా భూములకు మేము వారసులం అయినందున మాకు చట్టబద్ధంగా సంక్రమించింది. ప్రస్తుతం ఇట్టి భూములు తాత్కాలికంగా నారాయణ సింగ్ ఠాకూర్ తండ్రి కరణ్ సింగ్ ఠాకూర్, అనురాధ సింగ్ ఠాకూర్ భర్త రమేష్ సింగ్ ఠాకూర్, సాక్షి ఠాకూర్ తండ్రి రమేష్ సింగ్ ఠాకూర్, శివాని ఠాకూర్ తండ్రి రమేష్ సింగ్ ఠాకూర్ మొదలగు వారి పేరు పైన రెవెన్యూ రికార్డులలో తాత్కాలికంగా నమోదు చేయబడి ఉన్నాయి. ఇట్టి వ్యక్తులు రెవెన్యూ రికార్డులలో తమ పేరును ఆధారంగా చేసుకుని మూడవ వ్యక్తికి అమ్మడానికి ప్రయత్నం చేయుచున్నారు. ఇది ఉమ్మడి కుటుంబ ఆస్తి అయినందువలన నా క్లయింట్ చట్టబద్ధంగా వాటా కలిగి ఉన్నది. కావున ఎవరైనా వ్యక్తులు ఇట్టి భూములను కొనడానికి ప్రయత్నం చేసినట్లయితే ఇట్టి కొనుగోలు చెల్లనేరదు. కావున నా క్లయింట్‌ను సంప్రదించకుండా జరిగే ఎలాంటి బదలాయింపులు చట్టబద్ధంగా చెల్లనేరవు. కావున కొనుగోలుదారు జరిగే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది. నా క్లయింట్ చట్టబద్ధ హక్కు కోసం కోర్టులో దావావేయడానికి సిద్ధంగా వున్నది. కావున కొనుగోలుదారులు ఎవరైనా ఉన్నట్లయితే పై విషయాన్ని గమనంలోకి తీసుకుని నా క్లయింట్ లేదా న్యాయవాదిని సంప్రదించవలసిందిగా తెలియజేయడమైనది.

సం/- K.GOPAL Advocate
Enrl.No.AP/382/2002
Tandur, Vikarabad District.
Cell No. 9676913032, 8880329777, 8308362255







మహిళల సంక్షేమానికి కృషి


మానవపాడులో లబ్ధిదారులకు చెక్కుల అందిస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

మానవపాడు: మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శనివారం మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసి, సీసీ రోడ్డుకు భూమిపూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తోందన్నారు. రోడ్లు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో డీటీ కరుణకర్, ఆర్ఐ రజనీకాంత్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ రోశన్న, సర్పంచ్‌లు నరేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

పేద ప్రజలకు వరాలు

శాంతినగర్: ప్రభుత్వ పథకాలు ప్రజలకు వరాల్లాంటివని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. వడ్డేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయరాములు అధ్యక్షతన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. వడ్డేపల్లి మండలంలోని 54 మంది ఆడపిల్లల వివాహాలకు సంబంధించి రూ.54,06,264 విలువగల చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ రాజు, ఎంపీపీ రజిత, మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణ, రవిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అలంపూర్: క్యాంపు కార్యాలయంలో శనివారం అలంపూర్ మండలం కోనేరు చెందిన లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.2 లక్షల ఎల్‌ఓసీ అందించారు.

ఉండవెల్లి: ఆడపిల్లలకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం కంచుపాడు గ్రామంలో అనాథ పిల్లలు ముగ్గురుకి ఎమ్మెల్యే రూ.20 వేల ఆర్థిక సాయం చేశారు. అనాథలైన పిల్లలకు డబుల్ బెడ్రూం ఇల్లు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వడ్డెపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణ రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

రాజోళి: పేదలకు ప్రభుత్వం నిర్మించే ఇళ్లను వేగంగా పూర్తి చేయాలని, స్థలం ఉన్న వారికి వెంటనే ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు ఇవ్వాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని వైకుంఠ నారాయణస్వామి ఆలయంలో సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యలను తీర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. రాజోళి–శాంతినగర్ రోడ్డును సగం వరకు వేసి, అసంపూర్ణంగా వదిలేశారని వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిప్పన్న, విజయ్ కుమార్, రాజు, లక్ష్మన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.











నేటి తరంతో అంతరాన్ని తగ్గించుకునే ప్రయత్నం చేస్తా



ఒక తల్లిగా, ఒక పోలీస్ అధికారిగా నా ఆలోచనా విధానానికి నేటి తరంతో నాకున్న అంతరాన్ని తగ్గించుకునేలా ప్రయతి్నంచాలనుకుంటున్నాను. నేటి తరం ఆలోచనలను అర్థం చేసుకుంటూ వారి అభివృద్ధికి తగిన సూచనలు ఇస్తూ ఒక తల్లిగా ముందుకు వెళ్లాలనుకుంటున్నాను. చట్టం పరిధిలో మరింత చేరువయ్యేలా పనిచేసేందుకు ప్రణాళికలు రూపొందించుకుంటాను.

– సుమతి, మహిళా భద్రత విభాగం డీఐజీ

కొత్త ఏడాదిలో ప్రాజెక్టులు పూర్తవ్వాలి

సాక్షి, హైదరాబాద్: కృష్ణా ప్రాజెక్టులను కొత్త ఏడాదిలోనైనా పూర్తి చేయాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతి ఇల్లు ఆనందంగా ఉండాలి

సీఎం జగన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలని, మంచి ఆరోగ్యం అందించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వం తన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు.



క్లుప్తంగా...

కాంగ్రెస్ నేతలకు కొత్త బాధ్యతలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర కాంగ్రెస్‌లో పని విభజన జరిగింది. టీపీసీసీ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న ఏడుగురికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొత్త ఏడాదిలో కొత్త బాధ్యతలు అప్పగించారు. డాక్టర్ మల్లు రవి (సమన్వయం, నిర్వహణ), జి.నిరంజన్ (ఎన్నికల కమిషన్), టి.కుమార్‌రావు (కార్యక్రమాలు, సమాచారం), వేం నరేందర్‌రెడ్డి (సంస్థాగతం, డీసీసీలు, మండల కాంగ్రెస్ కమిటీలతో సమన్వయం), హెచ్.వేణుగోపాల్‌రావు (ప్రొటోకాల్, సంస్థాగత శిక్షణ), ఎస్.జగదీశ్వర్‌రావు (ఏఐసీసీ కార్యక్రమాల సమన్వయం), చామల కిరణ్‌కుమార్‌రెడ్డి (కమ్యూనికేషన్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా, బీమా)లకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు.

రాష్ట్ర అప్పులకు వడ్డీలు జనాలు కట్టాల్నా?

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర అప్పులకు వడ్డీలు జనాలు కట్టాల్నా అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. 'ఊపర్ షేర్వానీ.. అందర్ పరేషానీ' అన్నట్లుంది రాష్ట్ర పరిస్థితి అని ఆమె ట్వీట్ చేశారు. కేసీఆర్ చేసిన అప్పులకు రాష్ట్ర ఆదాయం కిస్తీలకే మిగలట్లేదన్నారు. రాష్ట్రం సిద్ధించిన నాటికి సంపద 16వేల కోట్లుకాగా.. ఇప్పుడు అప్పు 4.50 లక్షల కోట్లకు చేరిందన్నారు. ఎనిమిదిన్నరేళ్లుగా చేసిన అప్పులకు కట్టిన వడ్డీ లక్ష కోట్లని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చడం దుర్మార్గమని, ఇంత అప్పు చేసినా జనానికి ఒరిగింది మాత్రసున్నా అని షర్మిల విమర్శించారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేశానని.. ఇక బంగారు భారత్ చేస్తానంటూ దేశాన్ని దోచుకోవడానికి పోతున్నాడని షర్మిల ఆరోపించారు.

ప్రజలకు షర్మిల నూతన సంవత్సర శుభాకాంక్షలు.. రాష్ట్ర ప్రజలకు వైఎస్ షర్మిల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది ప్రజల జీవితాల్లో మరింతగా వెలుగులు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. 2023 ఎన్నికల ఏడాదని, కేసీఆర్ నీచ, నికృష్ట, నియంత, అవినీతి, అరాచక పాలనకు స్వస్తి పలికే సంవత్సరమన్నారు.

అసెంబ్లీ నియోజకవర్గాలకు బీజేపీ పాలక్‌లు

- తమకు కేటాయించిన సీట్లలో పార్టీ నిర్దేశం ప్రకారం కార్యక్రమాలు
- బూత్ కమిటీల అధ్యక్షులు, శక్తికేంద్రాల ఇన్‌చార్జిలు, మండల కమిటీలతో భేటీలు
- 7న బూత్ కమిటీలను ఉద్దేశించి వర్చువల్‌గా జేపీ నడ్డా ప్రసంగం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు ఆ పార్టీ జాతీయ నాయకత్వం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సంస్థాగతంగా పార్టీ బలోపేతంతో పాటు, మెజారిటీ సీట్లలో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసేందుకు డిసెంబర్ 29న నాలుగంచెల వ్యవస్థను ప్రకటించింది. ఈ వ్యవస్థలో పార్టీకి పూర్తి సమయమిచ్చి పనిచేసే ఫుల్‌టైమర్ 'విస్తారక్'తో పాటు కన్వీనర్, ప్రభారీ (ఇన్‌చార్జి), పాలక్‌లను నియమించారు. పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత, రాజకీయ సలహాలతో పాటు ఆయా నియోజకవర్గాల్లోని అన్ని రకాల వనరుల సమీకరణ బాధ్యతలను 'పాలక్'లకు అప్పగించారు. శనివారం కొందరు నాయకులు తమకు కేటాయించిన అసెంబ్లీ నియోజకవర్గాల బాధ్యతలు తీసుకుని పనిచేయడం ప్రారంభించారు. తమకు బాధ్యతలు అప్పగించిన సీట్లలో ఎన్నికలు ముగిసేదాకా ప్రతీనెల మూడురోజుల పాటు పూర్తి సమయమిచ్చి పనిచేయాలనే నిబంధను జాతీయ నాయకత్వం విధించింది. దీంతో నాయకులు ఆయా అసెంబ్లీసీట్లలోని పరిస్థితుల అధ్యయనంలో నిమగ్నమయ్యారు.

వర్చువల్ కుదరకపోతే వీడియో సందేశం..

ఇదిలా ఉంటే జనవరి 7న 119 అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో బూత్ కమిటీలు, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వర్చువల్‌గా ప్రసంగించనున్నారు. ఒకవేళ సమయాభావం వల్ల నడ్డా వర్చువల్‌గా ప్రసంగించే అవకాశం లేకపోతే వీడియో రికార్డింగ్ ద్వారా ఆయన సందేశం వినిపించనున్నట్టు పార్టీవర్గాల సమాచారం. పాలక్‌లుగా నియమితులైన వారిలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు ఉన్నారు. జనవరి మొదటివారంలో, ముఖ్యంగా 5,6,7 తేదీల్లో వీరంతా పాలక్‌లుగా ఆయా నియోజకవర్గాల్లో పని ప్రారంభించనున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి కిషన్‌రెడ్డి, మేడ్చల్‌కుడా.కె.లక్ష్మణ్, కుత్బుల్లాపూర్‌కు డీకే అరుణ, సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు ఇంద్రసేనారెడ్డి, పటాన్‌చెరువు–పి.మురళీధర్‌రావు, వరంగల్ తూర్పు– ఈటల రాజేందర్, మెదక్–ధర్మపురి అర్వింద్, చేవెళ్ల–ఏపీ జితేందర్‌రెడ్డి, జుక్కల్–జి.వివేక్ వెంకటస్వామి, ఎల్లారెడ్డి–రఘునందన్‌రావు, జూబ్లీహిల్స్–కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్–కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి, పరిగి–విజయశాంతి, ములుగు–సోయం బాపూరావు, రాజేంద్రనగర్–మర్రి శశిధర్‌రెడ్డి, కల్వకుర్తి–ఎస్.రామచంద్రరావు నియమితులైన విషయం తెలిసిందే. వీరంతా అసెంబ్లీ పాలక్‌లుగా తమకు అప్పగించిన విధుల నిర్వహణలో భాగంగా బూత్ కమిటీల అధ్యక్షులు, శక్తికేంద్రాల ఇన్‌చార్జిలు, మండల కమిటీ అధ్యక్షులతో భేటీలు నిర్వహించనున్నారు. జనవరి 7వ తేదీలోగా సంస్థాగతంగా అన్ని కమిటీల నియామకంపై కార్యాచరణ అమలు చేయనున్నారు.

పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వండి


- సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ
- క్వింటాలుకు రూ.15 వేలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్



సాక్షి, హైదరాబాద్: పత్తి పంటకు మద్దతు ధర కావాలని రైతులు రోడ్డెక్కితే ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని, విపత్కర పరిస్థితుల్లో ఉన్న రైతుల సమస్యలను ప్రభుత్వమే పట్టించుకోకుంటే రైతులు ఎవరికి చెప్పుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి.. సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. పత్తి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆయన సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. వానలు, చీడపీడల బెడదను తట్టుకుని, పండిన పత్తిని చూసిన రైతన్న ఆనందం, మార్కెట్‌లో ధర చూడగానే ఆవిరైపోతోందని, దళారుల రాజ్యంలో గిట్టుబాట ధర రాక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తికి పెట్టిన పెట్టుబడిని పరిగణనలోకి తీసుకుంటే కనీసం రూ.15 వేలు క్వింటాలుకు వస్తేకానీ రైతుకు గిట్టుబాటు కాని పరిస్థితి ఉందని, కానీ దళారులు కేవలం రూ.6–7 వేలు మాత్రమే చెల్లించడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. సరైన వ్యవసాయ విధానం, పంటల ప్రణాళిక లేకపోవడం, దిశానిర్దేశం చేసే వ్యవస్థలు కుంటుపడడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రేవంత్ పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ రుణ ప్రణాళికలు సరిగా అమలు చేయకపోవడం, విత్తనాలు, పురుగు మందుల సరఫరా చేయలేకపోవడం, ప్రకృతి విపత్తుల సమయంలో భరోసా ఇవ్వలేకపోవడం, తెగుళ్ల సోకి పంట నష్టం జరిగినప్పుడు పరిహారానికి భరోసా లేకపోవడం వంటి అనేక కారణాలు రాష్ట్రంలో వ్యవసాయాన్ని, రైతును సంక్షోభంలో పడేశాయని విమర్శించారు. ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా సగటున రోజుకు ఇద్దరు అన్నదాతలు బలవన్మరణానికి పాల్పడుతున్నారని, రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ నాలుగో స్థానంలో ఉందని జాతీయ క్రైం బ్యూరో (ఎన్సీఆర్బీ) లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం రైతుల ఆత్మహత్యల సంక్షోభంపై దృష్టి సారించాల్సిన అవసరం సూచించారు. అయితే తూతూ మంత్రపు చర్యలు కాకుండా శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించాలని అన్నారు. పత్తికి క్వింటాలుకు రూ.15 వేలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, తక్షణమే రూ.లక్ష రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాల ప్రైవేటు అప్పులను వన్‌టైం సెటిల్‌మెంట్ కింద పరిష్కరించేలా ప్రభుత్వ వ్యవస్థలు చొరవ తీసుకోవాలని, కౌలు రైతులకు కూడా అన్ని పథకాలను వర్తింపజేయాలని, పంటల బీమా పథకాల అమలుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో రేవంత్‌రెడ్డి కోరారు.

2022లో సర్కారు రైతుల ఉసురుపోసుకుంది

- ప్రజాకోర్టులో టీఆర్‌ఎస్‌కు శిక్ష తప్పదు: కోదండరెడ్డి



సాక్షి, హైదరాబాద్: సొంత రాష్ట్రంలోని ప్రజాసమస్యలు తీర్చకుండా సెంటిమెంట్‌గా పుట్టిన టీఆర్‌ఎస్ పేరు మార్చి ఢిల్లీ వెళ్లాలనుకుంటున్న సీఎం కేసీఆర్ ప్రయత్నాన్ని ఎవరూ హర్షించబోరని ఏఐసీసీ కిసాన్ సెల్ వైస్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి వ్యాఖ్యానించారు. ఇంట గెలవకుండా రచ్చ గెలవాలనుకోవడం అత్యాశే అవుతుందని అభిప్రాయపడ్డారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పంచాయతీరాజ్ సంఘటన్ వైస్ చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌రెడ్డి, అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడుతూ 2022 సంవత్సరంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుందని, రైతులు, రైతు కూలీలకు ఇబ్బందినామ సంవత్సరంగా మిగిలిపోయిందని చెప్పారు. కేసీఆర్ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత 7,098 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కనీసం ఆ కుటుంబాలకు పరిహారం కూడా ఇవ్వలేదని అన్నారు.

జనవరి 2న సర్పంచుల ధర్నా

గ్రామపంచాయతీలకు వచ్చే అన్ని నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాల కోసం దారి మళ్లిస్తోందని రాచమల్ల సిద్దేశ్వర్ ఆరోపించారు. రాష్ట్రంలోని 12,750 గ్రామపంచాయతీలకు నాలుగైదు నెలలుగా ఇవ్వాల్సిన రూ.1,250 కోట్ల రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులను ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెప్రగతి పేరుతో సర్పంచ్‌లను అప్పులపాలు చేశారని అన్నారు. స్థానిక సంస్థల పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా టీపీసీసీ ఆధ్వర్యంలో ఈనెల 2న ఇందిరాపార్కు వద్ద ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు.

బీజేపోడికి కల్యాణలక్ష్మి చెక్కు ఇవ్వనంటావా?

బాజిరెడ్డిపై ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆగ్రహం



దుబ్బాక టౌన్: 'ఆర్టీసీ చైర్మన్‌గా ఉన్న బాజిరెడ్డి గోవర్దన్ సభలో బీజేపోడు కల్యాణలక్ష్మి చెక్కు కోసం వస్తే ఇవ్వలేదని, అంత సంస్కారహీనంగా మాట్లాడుతున్నా, వేదికమీద ఉన్న మంత్రులు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి నోరు మెదపకపోవడం సిగ్గుచేటని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మండిపడ్డారు. శనివారం దుబ్బాక పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కుల, మతాలకు అతీతంగా వ్యవహరిస్తానని బాజిరెడ్డి గోవర్దన్ భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. కేంద్రం కూడా అదే విధానం అవలంబిస్తే తెలంగాణకు అన్యాయం జరగదా అని మంత్రులను ప్రశ్నించారు.

మద్దతు ధర పెంపుపై కేంద్రాన్ని ప్రశ్నించవా?

రేవంత్.. ధర నిర్ణయం కేంద్ర పరిధి అని తెలియదా?: నిరంజన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ధాన్యం కొనమంటే ముఖం చాటేసిన కేంద్రం గురించి పల్లెత్తు మాట అనని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం మీద బురదజల్లడం విడ్డూరంగా ఉందని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజకీయంగా వేరైనా ఈ రాష్ట్రం బిడ్డగా రేవంత్ ఎందుకు ప్రశ్నించడం లేదో చెప్పాలని, బీజేపీతో ఉన్న లోపాయికారి ఒప్పందం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ పత్తి గిట్టుబాటు ధర రాష్ట్రం పరిధిలో ఉంటుందా? కేంద్రం పరిధిలో ఉంటుందా? అనే విషయం కూడా తెలీదా అని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఇటీవల పత్తి మద్దతు ధర, రైతుల సమస్యలపై సీఎం కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి రాసిన లేఖపై నిరంజన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ గిట్టుబాటు ధర గురించి కేంద్రాన్ని ప్రశ్నించకుండా సీఎంకు లేఖ రాయడంలో రేవంత్‌రెడ్డి ఆంతర్యమేంటని ప్రశ్నించారు. మద్దతు ధరల విషయంలో స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తానని మాటతప్పిన ప్రధాని మోదీని, బీజేపీని ఎప్పుడైనా నిలదీశావా? అని అడిగారు.

రూ.లక్ష నగదు దగ్ధం



పాన్‌గల్: ఓ రైతుకు చెందిన లక్ష రూపాయలు నగదు కాలిబూడిదయ్యాయి. ఈ సంఘటన వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలంలో శనివారం చోటుచేసుకుంది. ఆ వివరాలు... బాధిత రైతు మరాఠి నర్సింహ వరి ధాన్యం విక్రయించగా వచ్చిన రూ.1.80 లక్షలు వచ్చాయి. దీంతో ఇంట్లో దాచాడు. శనివారం పొలానికి వెళ్లాడు. అప్పు ఇచ్చిన వ్యక్తికి డబ్బులు ఇచ్చేందుకు ఇంట్లో రూ.లక్ష తీసుకుని రావాలని భార్య రాములమ్మకు చెప్పాడు. భోజనంతోపాటు డబ్బులను కూడా ఆమె తీసుకెళ్లింది. పొలంలో ఓచోట భోజనాలను ఉంచి తాగునీరు తెచ్చేందుకు వెళ్లింది. పొలం సమీపంలో కొయ్యలకు నిప్పంటించారు. అవి భోజనాల వరకు వ్యాపించాయి. ఈ క్రమంలోనే కవరులో ఉంచిన నగదులో రూ.60వేలు పూర్తిగా, రూ.40వేలు పాక్షికంగా (70 శాతం) కాలిపోయాయి. దీంతో అప్పు ఎలా తీర్చాలంటూ రైతు కన్నీరుమున్నీరయ్యాడు.

నూతన డీజీపీకి ఎస్పీ శుభాకాంక్షలు

మహబూబ్‌నగర్ క్రైం: రాష్ట్ర డీజీపీగా నూతనంగా నియామకమై బాధ్యతలు చేపట్టిన అంజనీ కుమార్‌ను శనివారం హైదరాబాద్‌లో ఎస్పీ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.





మహబూబ్‌నగర్‌లో కొనుగోలుదారులతో కిక్కిరిసిన బేకరీ



జేపీఎన్‌సీఈ కళాశాలలో విద్యార్థినుల కేరింత

సందడే సందడి

ఉమ్మడి పాలమూరు జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. శనివారం రాత్రి నుంచే యువత వేడుకల్లో మునిగితేలారు. పట్టణాలు, పల్లెలు తేడా లేకుండా సంబరాలు చేసుకున్నారు. కేకుల కోసం బేకరీలకు క్యూ కట్టారు. కొందరు యువత ప్రత్యేకంగా విందులు ఏర్పాటు చేసుకున్నారు. కొందరు ప్రత్యేకంగా డీజేలు ఏర్పాటు చేసి నృత్యాలు చేశారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో కేకులు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కొల్లాపూర్‌లో కేక్ కట్ చేస్తూ..



నారాయణపేటలో కేకులు కొనుగోలు చేస్తూ..

పరుగులో తడబాటు



పరుగు ప్రారంభం చేస్తున్న ఏఎస్పీ రాములు



షాట్‌పుట్ వేస్తున్న యువకుడు

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 8నుంచి నిర్వహిస్తున్న ఎస్‌ఐ, కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షల ఈ నెల 3తో ముగియనున్నాయి. కాగా మరోసారి 1,600 మీటర్ల పరుగు పోటీలో అభ్యర్థుల తడబాటు కొనసాగుతుంది. శనివారం నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షల్లో మొత్తం 1,467మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 1,342 మంది హాజరుకాగా 125 మంది గైర్హాజరయ్యారు. పోటీలకు వచ్చిన అభ్యర్థులకు మొదట సర్టిఫికెట్ పరిశీలించి ఆ తర్వాత పరుగు పోటీ నిర్వహించారు. ఇందులో 1,053మంది అర్హత సాధించగా 289 మంది అర్హత పొందలేదు. ఆ తర్వాత చేపట్టిన ఎత్తు పరీక్షలో 992, లాంగ్‌జంప్‌లో 962, ఆ తర్వాత చివరగా నిర్వహించిన షాట్‌పుట్‌లో 916 మంది అర్హత పొందారు. ఇప్పటి వరకు జరిగిన దేహదారుఢ్య పరీక్షల్లో శనివారం ఎక్కువ సంఖ్యలో 426 మంది అర్హత పొందకపోవడం విశేషం.

చింతచెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

మహబూబ్‌నగర్ క్రైం: చింతకాయల కోసం చెట్టు ఎక్కిన వ్యక్తి ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు జారి కిందపడటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని బండమీదిపల్లికి చెందిన ఆంజనేయులు(46) పాలమూరు యూనివర్సిటీ ఫార్మసీ వసతి గృహంలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం యూనివర్సిటీ ఆవరణలో ఉన్న చెట్టు ఎక్కి చింతకాయలు తెంపుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. దీంతో ఆయన తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృత్యువాతపడ్డాడు. ఘటన స్థలాన్ని రూరల్ పోలీసులు సందర్శించి మృతదేహాన్ని జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు.

బహిర్భూమికి వెళ్లి శవమై..

బిజినేపల్లి : మండలంలోని వట్టెం గ్రామానికి చెందిన దాసరి మల్లేష్ (42) బుధవారం అర్ధరాత్రి బహిర్భూమికి ఇంటి నుంచి వెళ్లి స్థానిక కేఎల్‌ఐ కాల్వలో శవమై కన్పించాడు. ఎస్సై కృష్ణా ఓబుల్ రెడ్డి తెలిపిన వివరాలు.. అర్ధరాత్రి బహిర్భూమికి వెళ్లిన భర్త ఎంతకూ రాకపోవడంతో శనివారం బిజినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపడుతుండగా శనివారం మధ్యాహ్నం వట్టెం గ్రామ సమీపంలోని కేఎల్‌ఐ కాల్వ వద్ద మల్లేష్ శవమై కన్పించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మల్లేష్ మృతదేహాన్ని బయటికి తీయించి, పంచనామా నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఇంట్లో చోరీ

అచ్చంపేట రూరల్: ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం విరగ్గొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన మండలంలోని హాజీపూర్‌లో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పద్మ, కుటుంబ సభ్యులు శుక్రవారం వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం విరగ్గొట్టి ఇంటిలోకి ప్రవేశించి బీరువాలో ఉన్న రూ.70వేలు తీసుకెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చి గమనించారు. శనివారం అచ్చంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపారు.

కేజీబీవీ విద్యార్థులకు బొబ్బలు



విద్యార్థినులను పరీక్షిస్తున్న డీఎంహెచ్‌ఓ డా. రవిశంకర్

- కీటకాలు కరవడంతోనే..

అమరచింత: మండలంలోని పాంరెడ్డిపల్లి శివారులో ఉన్న కేజీబీవీలోని 20మంది విద్యార్థినులకు బొబ్బలు వచ్చాయి. ఏరియా ఏఎస్‌ఎం, ఆశ కార్యకర్తలు పరిశీలించి డీఎంఆర్‌ఎం ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రి వైద్యుడికి సమాచారమిచ్చారు. విషయన్ని శనివారం ఆస్పత్రికి వచ్చిన డీఎంహెచ్‌ఓ డా. రవిశంకర్‌కు తెలుపగా వెంటనే పాఠశాలకు చేరుకొని విద్యార్థినులను పరిశీలించారు. వైద్య శిబిరం ఏర్పాటుచేసి చికిత్స అందించాలని ఆత్మకూర్ ఆస్పత్రి వైద్యుడు డా. లక్ష్మణ్ పటేల్‌ను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ.. తరగతి గదుల్లోని కిటికీలకు సన్నటి జాలీ లేకపోవడంతో చుట్టూ ఉన్న పంట పొలాల నుంచి కీటకాలు వస్తున్నాయని.. వీటి కాటుతో విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు గుర్తించామని తెలిపారు. లైట్ పురుగులు కరవడంతోనే బొబ్బలు వచ్చి పగిలి ఇన్‌ఫెక్షన్ అయిందన్నారు. పూర్తిస్థాయిలో వైద్యం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాలలోని ఏఎన్‌ఎంలు విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తూ సమస్య తీవ్రంగా ఉండే పీహెచ్‌సీని సంప్రదించాలని సూచించారు. ఏరియా ఏఎస్‌ఎం, హెల్త్ సూపర్‌వైజర్లు వారంలో రెండు పర్యాయలు పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమాచారాన్ని అధికారులకు విన్నవించాలన్నారు. డీఎంహెచ్‌ఓ వెంట హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్, సీఆర్టీలు ఉన్నారు.

ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు పీయూ జట్టు



బెంగళూరు బయలుదేరుతున్న పీయూ జట్టుతో వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జనవరి 2 నుంచి 5 వరకు బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీలో నిర్వహించే ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో టేబుల్‌టెన్నిస్‌లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ జట్టు శుక్రవారం ప్రయాణమైంది. ఈ మేరకు జట్టు సభ్యులను పీయూ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ అభినందించారు. తమకు వచ్చిన మంచి అవకాశాన్ని వినియోగించుకుని, ఆటల్లో మంచి ప్రతిభ కనబర్చి, పీయూకు కప్ సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా వారికి ట్రాక్‌సూట్‌లు అందజేశారు. కార్యక్రమంలో పీడీ బాల్‌రాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, కథలప్ప, జట్టు సభ్యులు మహేష్, వంశీ, సాయికృష్ణ, రాజు, కె. మహేష్ పాల్గొన్నారు.

గోవా మద్యం పట్టివేత



పట్టుబడిన మద్యంతో పోలీసులు

గట్టు: రాష్ట్ర సరిహద్దుల్లోని బల్గెర చెక్ పోస్టు దగ్గర అక్రమంగా గోవా నుంచి తరలిస్తున్న మద్యాన్ని గద్వాల ఎక్సైజ్ అధికారులు శనివారం ఉదయం పట్టుకున్నారు. గద్వాల ఎక్సైజ్ సీఐ గోపాల్ కథనం మేరకు వివరాలిలా.. గోవా రాష్ట్రం నుంచి కర్ణాటక, తెలంగాణ మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలకు ముగ్గురు వ్యక్తులు మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా బల్గెర చెక్‌పోస్టు దగ్గర తనిఖీల్లో మద్యాన్ని పట్టుకున్నారు. డీటీఎఫ్ గద్వాల, గద్వాల, అలంపూర్ ఎస్‌ఐలతో కూడిన ప్రత్యేక బృందం సభ్యులు బల్గెర దగ్గర తనిఖీలు నిర్వహించగా.. 108 విస్కీ బాటిళ్లు, 25 రాయల్ చాలెంజ్, 5 బ్లెండర్ స్ప్రైడ్, 5 ఐబీ విస్కీ బాటిళ్లు తదితరవి పట్టుకున్నారు. ప్రకాశం జిల్లా ముండ్లమూర్‌కు చెందిన మెదరమట్ల అనికుమార్, మెదరమట్ల నరేంద్ర కుమార్, నంద్యాల జిల్లా చినరాజుపాలెంకు చెందిన హుస్సేన్‌బాషల నుంచి గోవా మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్‌ఐ పటేల్‌బానోతు, మోహన్, రాజేందర్, గోవర్ధన్, హరి, కానిస్టేబుళ్ల రవి, నాయుడు, షబ్బీర్, హరిప్రసాద్, నవీన్, గోవిందు పాల్గొన్నట్లు సీఐ గోపాల్ తెలిపారు.